Paatasala Inc., A 501 C (3) Certified Non-Profit Organization

# పాఠశాల - తానా తెలుగు పోటీలు 2019

## Rules for - వినండి రాయండి

**పర్యవేక్షకులకు సూచనలు, తప్పక పాటించాల్సిన నిబంధనలు :**

1. ప్రతి అభ్యర్థి తమ పేరును, తేదీని ప్రశ్నా పత్రంలో రాయమని చెప్పండి. వారు రాశారు అని నిర్ధారించుకున్న తర్వాతే పరీక్ష మొదలు పెట్టండి.(అభ్యర్థి పేరు, తేదీలేనివి అంగీకరించబడవు.) అభ్యర్థులు పరీక్ష రాయడానికి తమ పెన్నులు తామే తెచ్చుకోవాలి.
2. పరీక్ష మొదలుపెట్టే ముందు ఒకసారి బిగ్గరగా ఏవైనా రెండు పదాలు (ప్రశ్నాపత్రంలో లేనివి) చెప్పి అందరికి స్పష్టంగా వినపడుతోంది అని ముందుగా నిర్ధారించుకోండి.
3. అభ్యర్థులు పరీక్ష సమయంలో మధ్యలో బయటకు వెళ్ళడాన్ని అనుమతించరాదు. (రెస్ట్ రూమ్ కు వెళ్ళవలసి వస్తే, పదాలు మళ్ళీ రిపీట్ చేయబడవు. అందువల్ల ముందు గానే అభ్యర్థులను హెచ్చరించండి.)
4. పరీక్ష హాలులో పర్యవేక్షకులు, పరీక్ష రాసే అభ్యర్థులకు తప్ప ఇతరులకు ప్రవేశం ఉండదు.
5. ఒకవేళ పరీక్ష మొదలయిపోయాక ఎవరైనా అభ్యర్థులు పరీక్ష రాయడానికి వస్తే, అనుమతించినా వారికోసం అప్పటికే చెప్పేసిన పదాలు వారికోసం చెప్పకూడదు/ ఆఖర్లో అదనపు సమయం ఇవ్వకూడదు.
6. అభ్యర్థులు తమ మంచినీళ్ళ సీసా తెచ్చుకోవచ్చు. చరవాణులు( సెల్ ఫోన్లు) లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ( మెసేజ్ రిసీవింగ్ సౌకర్యం గల వాచీలు, ట్యాబ్ లు మొదలైనవి సైతం ) పరీక్ష హాలులోకి తీసుకురాకూడదు. వినియోగించకూడదు. ( అత్యవసర పరిస్థితుల్లో పర్యవేక్షకులు సంసిద్ధంగా ఉండాలి)
7. ఒక్కో ప్రశ్న రెండు సార్లు మాత్రమే చదవండి. ( 5 సెకన్ల వ్యవధి తేడాలో)
8. ఒక్కో ప్రశ్నకి/ పదానికి 60 సెకండ్స్ టైమర్ ని పెట్టుకోండి.
9. జవాబు పత్రాలను తీసుకునే క్రమంలో విద్యార్థి పేరు, తేదీ రాశారో లేదో సరి చూడండి.
10. అభ్యర్థి జవాబు పత్రం పై ఏవిధమైన అదనపు సమాచారం రాసినా ఆ జవాబు పత్రం అంగీకరించబడదు.

పాఠశాల తానా పోటీలు

Paatasala Inc., A 501 C (3) Certified Non-Profit Organization

**అభ్యర్థులకు సూచనలు :**

1. పరీక్ష రాయడానికి పెన్నులు తెచ్చుకోవాలి.
2. జవాబు పత్రంలో పేరు, తేదీ స్పష్టంగా రాయండి . (అభ్యర్థి పేరు, తేదీలేనివి అంగీకరించబడవు. అలాగే మరింకేవిధమైన అదనపు సమాచారం రాయకూడదు. అలా రాస్తే ఆ జవాబు పత్రం అంగీకరించబడదు.)
3. మొత్తం 25 పదాలు రాయాల్సి ఉంటుంది.
4. ఒక్కో పదం రెండు సార్లు చదవడం జరుగుతుంది.ఒక్కోపదం రాయడానికి 60 సెకన్ల వ్యవధి ఇస్తారు.
5. మంచినీళ్ళ సీసా తెచ్చుకోవచ్చు. చరవాణులు( సెల్ ఫోన్లు) లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ( మెసేజ్ రిసీవింగ్ సౌకర్యం గల వాచీలు, ట్యాబ్ లు మొదలైనవి సైతం ) పరీక్ష హాలులోకి తీసుకురాకూడదు. వినియోగించకూడదు.
6. ఒకవేళ పరీక్ష మొదలయిపోయాక పరీక్ష రాయడానికి వస్తే, లోనికి అనుమతించినా వారికోసం అప్పటికే చెప్పేసిన పదాలు చెప్పబడవు./ ఆఖర్లో అదనపు సమయం ఇవ్వబడదు.

పాఠశాల తానా పోటీలు

## Rules for - తెలుగు వెలుగు

**పర్యవేక్షకులకు సూచనలు, తప్పక పాటించాల్సిన నిబంధనలు :**

1. ప్రతి అభ్యర్థి తమ పేరును, తేదీని ప్రశ్నాపత్రంలో రాయమని చెప్పండి.
2. పరీక్ష మొదలయ్యాకా హాలులోకి వచ్చే అభ్యర్థులకు ఆఖర్లో అదనపు సమయం కేటాయించకూడదు.
3. అభ్యర్థులు పరీక్ష సమయంలో మధ్యలో బయటకు వెళ్ళడాన్ని అనుమతించరాదు. (రెస్ట్ రూమ్ కు వెళ్ళవలసి వస్తే, పదాలు మళ్ళీ రిపీట్ చేయబడవు. అందువల్ల ముందు గానే అభ్యర్థులను హెచ్చరించండి.)
4. పరీక్ష హాలులో పర్యవేక్షకులు, పరీక్ష రాసే అభ్యర్థులకు తప్ప ఇతరులకు ప్రవేశం ఉండదు.

5. అభ్యర్థులు తమ మంచినీళ్ళ సీసా తెచ్చుకోవచ్చు. చరవాణులు( సెల్ ఫోన్లు) లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ( మెసేజ్ రిసీవింగ్ సౌకర్యం గల వాచీలు, ట్యాబ్ లు మొదలైనవి సైతం ) పరీక్ష హాలులోకి తీసుకురాకూడదు. వినియోగించకూడదు. ( అత్యవసర పరిస్థితుల్లో పర్యవేక్షకులు సంసిద్ధంగా ఉండాలి)
6. అభ్యర్థులు పరీక్ష రాయడానికి తమ పెన్నులు తామే తెచ్చుకోవాలి.
7. ప్రశ్నాపత్రం ఇచ్చే ముందు ఒకసారి ప్రశ్నలు, ఆప్షన్స్ సరిగ్గా ఉన్నాయో లేదో నిర్థారించుకోండి.
8. జవాబు పత్రాలను తీసుకునే క్రమంలో అభ్యర్థి పేరు, తేదీ రాశారో లేదో సరి చూడండి.
9. పర్యవేక్షకులు, అభ్యర్థులతో జవాబులు రాసే విధానంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై తప్ప మరే ఇతర విషయాలను చర్చించరాదు.
10. అభ్యర్థి జవాబు పత్రం పై ఏవిధమైన అదనపు సమాచారం రాసినా ఆ జవాబు పత్రం అంగీకరించబడదు.

**అభ్యర్థులకు సూచనలు :**

1. పరీక్ష రాయడానికి పెన్నులు తెచ్చుకోవాలి. జవాబు పత్రంలో పేరు, తేదీ స్పష్టంగా రాయండి .(అభ్యర్థి జవాబు పత్రం పై ఏవిధమైన అదనపు సమాచారం రాసినా ఆ జవాబు పత్రం అంగీకరించబడదు.)
2. మొత్తం 25 మార్కులకు అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయడం / గుర్తించడం చేయాలి.
3. చాలా మటుకు ఒక్కో ప్రశ్నకీ ఒక్కొక్క మార్కు కేటాయించబడుతుంది. కొన్ని ప్రశ్నలకు 2 లేదా 4 లేదా 5 మార్కులు కూడా ఉంటాయి. అన్నీ కలుపుకుని మొత్తం 25 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది.
4. మంచినీళ్ళ సీసా తెచ్చుకోవచ్చు. చరవాణులు( సెల్ ఫోన్లు) లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ( మెసేజ్ రిసీవింగ్ సౌకర్యం గల వాచీలు, ట్యాబ్ లు మొదలైనవి సైతం ) పరీక్ష హాలులోకి తీసుకురాకూడదు. వినియోగించకూడదు.
5. ఉదాహరణ / నమూనా ప్రశ్నలు మా వెబ్ సైట్ లో పొందు పరచాము.

పాఠశాల తానా పోటీలు

6. ప్రశాంతంగా తడబడకుండా, కంగారు పడకుండా ప్రశ్నను క్షుణ్ణంగా చదివి జవాబు గుర్తించండి/రాయండి.

## Assessment Guidelines

**ప్రశ్నాపత్రం దిద్దేవారికై సూచనలు, తప్పక పాటించాల్సిన నిబంధనలు :**

1. అభ్యర్థి పేరు, తేదీలేనివి అంగీకరించబడవు.
2. ప్రతీ ప్రశ్నకు కేటాయించిన మార్కులు / మీకు ఇచ్చిన జవాబు పత్రం తో సరి చూసుకుని అభ్యర్థి జావాబులకు మార్కులు కేటాయించండి.(ఒక్కో ప్రశ్నకీ ఒక్కొక్క మార్కు కేటాయించబడుతుంది. కొన్ని ప్రశ్నలకు 2 లేదా 4 లేదా 5 మార్కులు కూడా ఉంటాయి. అన్నీ కలుపుకుని మొత్తం 25 మార్కులకు ప్రశ్నాపత్రం ఉంటుంది.)
3. అభ్యర్థి జవాబు పత్రం పై ఏవిధమైన అదనపు సమాచారం రాసినా ఆ జవాబు పత్రం అంగీకరించబడదు.

పాఠశాల తానా పోటీలు